


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శనివారం | 12 జులై 2025

పేజీలు 8






# సౌమ్యనాథస్వామి సన్నిధిలో చమర్తి

**-స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చమర్తి జగన్ మోహన్ రాజు**

**నందలూరు,మేజర్ న్యూస్:**
నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు శ్రీ సౌమ్య నాద స్వామి కళ్యాణం సందర్భంగా స్వామి వారి కి టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నందలూరు మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,

మిగతా 2లో

## హెచ్. చెర్లోపల్లె అభివృద్ధికి కృషి చేస్తా

**-మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత**

**-సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి చమర్తి**

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్:** రాజంపేట మండల పరిధిలోని హెచ్. చెర్లోపల్లి అభివృద్ధికి కృషి చేస్తానని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా హెచ్. చెర్లోపల్లి గ్రామంలో ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమాన్ని ఆయన కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన

మిగతా 2లో



## రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు

**- గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు కృషి**




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి రవికృష్ణ ఉత్తర్వుల మేరకు, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నమయ్య జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా శుక్రవారం రైల్వే కోడూరు నుండి రాజంపేట మీదుగా వెళ్లే ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైల్ బోగిలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు, అక్రమ రవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గానీ, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియ జేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం పోలీసులు, జిల్లా పోలీసులు , రైల్వే ఆర్పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉంది చర్యలు తీసుకోండి

**-నిజాయితీగా పార్టీకి పనిచేస్తుంటే దాడులు చేస్తున్నారు**

**-చంద్ర బాబు, లోకేష్ కార్యకర్తలకు అండగా ఉండాలి**

**-దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-పోలీసులకు పిర్యాదు చేసిన టీడీపీ కార్యకర్త వరుణ్**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** టిడిపిలో యాక్టివ్‌గా తిరుగుతూ సంస్థాగత ఎన్నికలలో పాల్గొంటున్న తనపై టీడీపీ నాయకుడు మహేష్ నాయుడు అతని అనుచరులు దాడి

మిగతా 2లో





## సానిపాయి గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో జవహర్ బాబు

**వీరబల్లి, మేజర్ న్యూస్:** వీరబల్లి మండలంలోని సానిపాయి గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో జవహర్ బాబు కార్యాలయంలో ఎటువంటి సిబ్బంది లేకపోవడంతో ఆశ్చర్యపోయిన ఎంపీడీవో. తమ సమస్యలపై గ్రామ సచివాలయం కి వచ్చిన ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని ప్రజల ఇచ్చిన అర్జీలను స్వీకరించి త్వరలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని అర్జీదారులకు ఎంపీడీవో వివరించడం జరిగినది. గత రెండు రోజులుగా సానిపాయి గ్రామపంచాయతీలో ఎటువంటి సిబ్బంది లేకపోవడం ఆశ్చర్యం వేస్తుందని ఎంపీడీవో తెలిపారు.

## నేడు విద్యుత్ పరఫరాకు అంతరాయం

**రాజంపేట, మేజర్ న్యూస్:** శనివారంరాజంపేట టౌన్, పుల్లంపేట మండలం మరియు 33/11 కేవీ నందలూరు, పాటూరు, చింతకాయల పల్లె , యస్ టి పల్లె, చిన్నాయగరి పల్లి సరస్వతిపురం, తాళ్లపాక, బ్రాహ్మణపల్లి, ఆకేపాడు, పుత్తనవారిపల్లి, దళావేపల్లి, రెడ్డిపల్లి, కుండ్లు పల్లి సబ్ స్టేషన్స్ నందు 11 కె.వి ఫీడర్ కు సమీపం లో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం మరియు మరమ్మత్తులు చేయదలచామని, కావున ఈ సబ్ స్టేషన్స్ మరియు పరిసర గ్రామీన ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 8.00 నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు నిలిపి వేయబడును. కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినది గా డి ఈ ఈ సురేంద్రనాథ్ తెలియజేశారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి నడక ఓ మంచి సాధనం

**- శ్రీ ఎం,సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,డీఎస్పీ మహేంద్ర వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సంపూర్ణ ఆరోగ్యానికి నడక ఓ మంచి సాధనమని సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం,సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,డీఎస్పీ మహేంద్రలు పేర్కొన్నారు.శుక్రవారం సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాకథాన్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ సత్సంగ్ ఫౌండేషన్ దగ్గర ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్,అనిబిసెంట్ సర్కిల్,బెంగళూరు బస్టాండ్ వరకు చేరుకొని తిరిగి నక్కలదిన్నె మీదుగా స్వాస్థ్య ఆసుపత్రికి చేరుకుంది.ఈ ర్యాలీని ఎం,సబ్ కలెక్టర్,డీఎస్పీలు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిరోజు నడకను అలవాటు చేసుకోవాలన్నారు.ప్రతిరోజు మూడు కిలోమీటర్లు నడవడం ద్వారా ఆరోగ్యం,ఆహ్లాదం లభిస్తుందన్నారు.నడవడం ద్వారా చాలారకాల జబ్బులు దరిచేరవన్నారు. ఈ వాకథాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ప్రస్తుత యాంత్రిక జీవనానికి అలవాటు పడి మానవుడు ఒత్తిడికి లోనవుతున్నారని,దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు నడవడం ఎంతో శ్రేయస్కరమన్నారు.వాకథాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్సంగ్ ఫౌండేషన్,స్వాస్థ్య సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** వాహన చోదకులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు కచ్చితంగా పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం వాహన తనిఖీలో భాగంగా పలు వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగం ప్రాణాంతకమని వాహన చోదకులకు సూచనలు చేశారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోతే జరిమానా తో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ నజీర్ భాష, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.






# ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు విజన్

**- కూటమి ఏడాది పాలనలో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం**
**- అన్నమయ్య జిల్లా వైకాపా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి**
**- తంబళ్లపల్లి వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం సక్సెస్**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు విజన్ అని కూటమి ఏడాది పాలనలో రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని అన్నమయ్య జిల్లా వైకాపా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అధ్యక్షతన తంబళ్లపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,జిల్లా పరిశీలకులు సురేష్ బాబు,సీనియర్ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా,ప్రజలపై అదనపు భారం మోపుతోందని విమర్శించారు. అభివృద్ధి,సంక్షేమాన్ని గాలికొదిలేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,వైఎస్సార్సీపీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు బైసాని చంద్ర శేఖర్ రెడ్డి, నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు అనిత చక్రవర్తి, నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు నేరెళ్ల రెడ్డి హరి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి,పి.టి.యం ఎంపీపీ మహమ్మద్,జెడ్పిటిసి ఉంగరాల శివన్న,వైసిపి సీనియర్ నాయకుడు కంచి కోదండ, వైసిపి పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,ఎంపీటీసీ నాగార్జున రెడ్డి,వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ,సర్పంచ్ నాగిరెడ్డి,జడ్పిటిసి రామచంద్ర యాదవ్,హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి,విద్యార్థి విభాగం నియోజవర్గం అధ్యక్షుడు అభిలాష్ రెడ్డి,హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ శ్రీకుర్తి శంకర్ రెడ్డి, వైసిపి నాయకులు కంచి శ్రీకాంత్ రెడ్డి, ప్రదీప్, జైపాల్ రెడ్డి,సబ్బీ,తరుణ్ రెడ్డి,సాయి, తుమ్మగింజలు జనార్దన్,ముజీర్ షేక్,జి.చాంద్ భాషా, అంజుమ్మ,గట్ల మీద నరసింహ నాయుడు,డ్రైవర్ రాజా,సోము, ఆరు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచండి : ఏపీడి నందకుమార్ రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన 80% మంది కూలీలకు పని కల్పించాలని క్షేత్ర సహాయకులను ఏపీ డి నందకుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్ర సహాయకుల సమీక్షలో ఆయన పంచాయతీల వారీగా కూలీల సంఖ్య, చేస్తున్న పనుల వివరాలను కనుగొని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నేటి నుండే ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ లతో బాటు వికలాంగులకు సైతం పని కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఎంపీడీవో థామస్ రాజా మాట్లాడుతూ పండ్లతోటల పెంపకాలపై రైతులకు అవగాహన కల్పించి మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్లు సైతం క్షేత్ర సహాయకుల సహకారంతో కూలీల సంఖ్య పెంచడానికి తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సమీక్ష లో ఎంపీడీవో థామస్ రాజా, ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు పుష్పకుమారి, సుజాత , బాలగంగాధర్ , భూదేవి క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## మనిషి పుట్టుక ఎలా ఉన్నా మరణం గొప్పగా ఉండాలి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని సంతలో యాచిస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధుడు మృతి చెందడంతో మదనపల్లె టూ టౌన్ పోలీస్ శాఖ ఆ యాచకుని వివరాల కోసం మదనపల్లి బోధన ఆసుపత్రి మార్చురీలో ఉంచారు.అతని కుటుంబ సంబంధికులు ఎవరు ముందుకు రాకపోవడంతో హెల్పింగ్ మైండ్స్ బృందానికి సమాచారం అందించగా,అతని దహన సంస్కారాలు హిందు సాంప్రదాయ బద్ధంగా,హిందు స్మశాన వాటికలో నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎవరు లేని వారికి తమ సంస్థ ముందుకు వచ్చి అనాథ మృతదేహాలను వారివారి మత సాంప్రదాయబద్ధంగా తమ సంస్థ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో 917 కరోనా మృతదేహాల అంత్యక్రియలు,వందలాది అనాథ మృతదేహాల అంత్యక్రియలు,ఫుడ్ బ్యాంక్, సానిటరీ ప్యాడ్ బ్యాంక్,ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్,రక్తదాన శిబిరాలు,క్యాన్సర్ బాధితులకు ఉచితంగా విగ్గులు పంపిణీ ఇలా పలు సేవలను హెల్పింగ్ మైండ్స్ బృందం అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్,సంస్థ సభ్యులు కమ్మల ఆనంద్,కిరణ్,చైతు,చరణ్,ఫయాజ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగం : ఎమ్మెల్యే నల్లారి

**కలికిరి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలికిరి మండలం అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రి లో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకుని ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని కొంతమంది సీఎంఆర్ఎఫ్ కింద సహాయం పొందడానికి దరఖాస్తు చేసుకోవడంతో, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను కలికిరి మండలం తమ స్వగృహం నగిరిపల్లిలో బాధిత బంధువులకు అందజేశారు. 30. లక్షల 13. వేల 719 రూపాయలు సీఎం సహాయ నిధి 32 చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి తన చేతులు మీదుగా అందజేశారు.





## బంగారుపాళ్యంలో జగన్నాటకం ఆకట్టుకోలేదు

**- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్ చౌదరి విమర్శలు**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మామిడి రైతుల పరామర్శ పేరిట బంగారుపాళ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రదర్శించిన జగన్నాటకం ఆకట్టుకోలేకపోయిందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్ చౌదరి విమర్శించారు.శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మామిడి రైతుల పరామర్శ పేరుతో జగన్ విధ్వంసకర రాజకీయాలకు తెరతీశారన్నారు.మామిడి రైతు పండించిన పంటను నేలపాలు చేయడం,ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివపై దాడి చేయడం వంటివి వైసిపి నీచసంస్కృతికి నిదర్శనమన్నారు.జగన్ పర్యటనలో రైతులు లేరని,అందరూ వైసిపి కార్యకర్తలేనన్నారు.ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల మీద దాడులు ఇష్టానుసారంగా చేస్తూ ఉంటే భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రంలో ఏ జర్నలిస్టుకైనా రక్షణ లేకుండా పోతుందని,ఇందుకు కఠినమైన చట్టాలు తీసుకురావాలన్నారు.వైసిపి నాయకుల తీరు ఇలాగే కొనసాగితే ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఉత్తన్న,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శశి కుమార్,రాజేంద్రప్రసాద్,కళ్యాణ్,గౌతమ్ కుమార్ రెడ్డి,హరి,రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చౌక దుకాణం పై విజిలెన్స్ అధికారులు దాడులు

**-1 వ షాపును సీజ్ చేసిన అధికారులు**



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని నారాయణరెడ్డి పల్లె గ్రామం షాప్ నెంబర్ 1 పేయలవాండ్ల పల్లె చౌక దుకాణంపై విజిలెన్స్ అధికారులు గీతా వాణి, ఖాజా హుస్సేన్ శుక్రవారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తో కలిసిదాడులు నిర్వహించారు.. చౌక దుకాణంలో ఉండవలసిన స్టాక్ కన్నా తక్కువగా స్టాక్ ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో స్టాక్ వ్యత్యాసాలపై కేసు నమోదు చేసి షాప్ నెంబర్ 1 పైల్వాండ్లపల్లి షాపును క్లోజ్ చేసినట్లు తెలిపారు. ప్రజలకు అందించాల్సిన నిత్యవసర సరుకులు సక్రమంగా సరఫరా చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. చౌక దుకాణాలపై ఆకస్మిక తనిఖీ చేపట్టి వ్యత్యాసాలు ఉంటే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, మండల ఆర్ ఐ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అబేట్ ద్రావణం పిచికారి



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని మురికి కాలువల వద్ద పలుచోట్ల మున్సిపాలిటీ సిబ్బంది అబేటి ద్రావణాన్ని పిచికారి చేశారు. దోమలు లార్వా నిరోధక పెంపకం మరియు నిర్మూల ప్రయత్నాల్లో భాగంగా దోమలు వృద్ధి చెందే ప్రదేశాలైన మురికి కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రావణాన్ని స్ప్రే చేయడం వల్ల దోమల లార్వాలు చనిపోవడం జరుగుతుందని దీని ద్వారా మలేరియా, డెంగ్యూ , చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి చెత్త , పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ సిబ్బందికి అందజేస్తూ సహకరించాలన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధులు ప్రబలకుండా బాధ్యతగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు.

# దేశాభివృద్ధికి మనిషే మూలధనం

**-యువజనుల సంఖ్య తగ్గడం ఆందోళనకరం**

**-పెరుగుతున్న జనాభాపై అవగాహన అవసరం**

**-డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి**





**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్:** దేశ అభివృద్ధికి మానవ వనరే అసలైన మూలధనమని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం డైట్ నందు ఏర్పాటు చేసిన సెమినార్ లో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జనాభా, దాని ప్రభావాలు, సవాళ్లు , పరిష్కారాలపై అవగాహన కల్పించడమే ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. సుస్థిరాభివృద్ధి సాధించడం ద్వారా అధిక జనాభా వలన ఏర్పడే సమస్యలను పరిష్కరించవచ్చున్నారు. 1991 తరువాత నుంచి జనాభా సంఖ్యా పరంగా పెరిగినా, అంతకుముందు సంవత్సరాలతో పోల్చుకుంటే పెరుగుదల రేటు మాత్రం క్రమంగా క్షీణిస్తోందన్నారు. దానికి కారణం తక్కువ మందిని కని సక్రమంగా పెంచి, అన్నీ సమకూర్చగలిగితే చాలనే భావన పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలలో ఏర్పడి వారు చిన్న కుటుంబాలకే మొగ్గు చూపడ మేనన్నారు.రాబోయే 25 సంవత్సరాలలో భారతదేశంలో వృద్ధుల సంఖ్య పెరిగి యువజనుల సంఖ్య తగ్గడం ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఒకరిద్దరు కాదు ముగ్గురు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలను కనాలన్న సూచనలు వస్తున్నా యన్నారు. అనంతరం సెమినార్ లో పాల్గొని ప్రతిభ చూపిన తన్మయి, తస్మియా, తహేర, సాదిక్ విద్యార్థులకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్స్ శివ భాస్కర్, వై సి రెడ్డప్ప రెడ్డి, గిరిబాబు యాదవ్, తిరుపతి శ్రీనివాసులు, శివ ప్రసాద్, కలీముల్లా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**-విద్యుత్‌శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి**



**రాజంపేట, మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అలాకాకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆలస్వత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ అన్నమయ్య జిల్లా ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం రాజంపేట విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం లో డివిజన్లోని ఏడీలు, ఏఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించి డివిజన్ పరిధిలో జరుగుతున్న పనులు విద్యుత్ బకాయిలు వసూళ్లు, బిల్లింగ్ తదితర అంశాలపై మండలాల వారీగా ఏ ఈ లతో సమీక్షించారు. ఏఈలు అందరూ వారి వారి పరిధిలోని లైన్ మెన్ ల ఫోన్ నెంబర్లను విద్యుత్ స్తంభాలపై ప్రచూరించాలని తెలిపారు. ఆ విధంగా ప్రచురించడం వల్ల వినియోగదారులు కరెంటు పోయిన సమయంలో ఆ లైన్ మెన్ కు ఫోన్ చేసి ఎంతసేపటికి విద్యుత్తు తిరిగి వస్తుందని తెలుసుకుంటారని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినట్లు అవుతుందని తెలిపారు. త్వరలోనే వినియోగదారు నెంబర్లకు కరెంటు పోయిన వెంటనే మెసేజ్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ వినియోగదారుడు అయితే కరెక్ట్ సెల్ నెంబర్ ఇచ్చి ఉంటారో ఆ నెంబర్ కు ఎల్ సి ఎందుకు తీసుకున్నారు. ఎంతసేపటికి కరెంటు వస్తుందని సమాచారం మెసేజ్ రూపంలో వస్తుందని తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేసిన డివైఈవో

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ప్రైవేటు పాఠశాలను మదనపల్లి డివైఈవో లోకేశ్వర్ రెడ్డి తనిఖీ చేసి ఇండ్ల మధ్య ప్రైవేట్ పాఠశాలను నడుపుతుండడంతో ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నామని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని,అదే వీధికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కృష్ణమూర్తి, సిరికల్చర్ డిపార్ట్మెంట్లో పదవి విరమణ చెందిన భాస్కర్ రెడ్డిలు ముఖ్యమంత్రి కార్యాలయానికి, విద్యాశాఖ మంత్రి, డీఈఓ కార్యాలయాలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మదనపల్లి డివైఈవో లోకేశ్వర్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ ను మండల ఎంఈఓ వెంకటరమణతో కలిసి పాఠశాలను తనిఖీ చేసి ఫిర్యాదుదారులతో మాట్లాడి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా డివైఈవో మాట్లాడుతూ గతంలో వచ్చిన ఫిర్యాదుల దృష్టిలో ఉంచుకొని పాఠశాలను మార్చాలని పాఠశాల యాజమాన్యానికి తెలియజేశామని త్వరలో పాఠశాలను మారుస్తానని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ రాందాస్ తెలియజేసినట్లు తెలిపారు. గతంలో తక్కువ మంది విద్యార్థులతో నడుపుతున్న పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగడంతో ఇరుకు గదులలో పాఠశాల నిర్వహణ జరుగుతున్నట్లు తెలిపారు.అయితే డిఇఓ ఆదేశాల మేరకు పాఠశాల నిర్వహణ పై తాను నివేదిక ఇస్తున్నట్లు తెలిపారు.అవసరం అయితే మరోసారి డిఇఓతో వచ్చి సమస్య పరిష్కారం చేపడతామని డివైఈవో లోకేశ్వర్ రెడ్డి విలేకరులకు తెలిపారు.



సూర్య
www.suryaa.com
శనివారం
12 జూలై 2025

# పండుగలా మెగా పేరెంట్స్ ,టీచర్స్ ఆత్మీయ సమావేశం : కేజీబీవీ ప్రిన్సిపల్ తులసి



**చిట్వేలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ మండల కేంద్రంలోని చిట్వేల్ కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపల్ కుమారి తులసి ఆధ్వర్యంలో శుక్రవారం, విజయవంతంగా ముగిసింది.గత రెండు రోజుల నుండి పాఠశాల టీచర్స్ మరియు విద్యార్థినిలు కలిసి చాలా ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందులవారిపల్లి సర్పంచ్ రామాంజులు , చిట్వేలి మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నవీన్ బాబు, సిడిపిఓ నిర్మలా జ్యోతి, దాతలు కాకర్ల నాగార్జున , మానవత సంస్థ సభ్యులు జనార్ధన్, మహిళా కానిస్టేబుల్ రాధిక తదితరులు హాజరయ్యారు.ఈ సమావేశంలో కేజీబీవీ ప్రిన్సిపల్ తులసి మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకై విద్యార్థి మిత్ర, మధ్యాహ్న భోజన పథకం ,తల్లికి వందనం వంటి పథకాలను గురించి వివరించారు.ఎస్సై నవీన్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లలకు అవగాహన కల్పించడానికి మాదగ ద్రవ్యాల వినియోగం గురించి వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి బాల్య వివాహాలను అరికట్టడం గురించి విలువైన సందేశాన్ని అందించడం జరిగింది . తదనంతరం పాఠశాల విద్యార్థినీలు చాలా అద్భుతంగా విచ్చేసిన అతిథుల మనసులు ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో మమేకమై ఆటల పాటలతో ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణాన్ని వారి బాల్యం గుర్తుకొచ్చేలా సరదాగా గడిపారు. ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తరపున అతిథుల చేతుల మీదుగా బహుమతి పురస్కారాలు ఇచ్చి ప్రోత్సహించడం కేజీబీవీ పాఠశాల పట్ల వారికి మరింత అభిమానం పెరిగేలా చూపరులను ఆకట్టుకుంది.తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయసమ్మేళనాన్నిఎంతో మర్యాదపూర్వకంగా ఘనమైన ఏర్పాట్ల మధ్య విందు భోజనాన్ని తలపించే విధంగా ఇంత చక్కగా కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రిన్సిపల్ తులసి మరియు ఉపాధ్యాయ బృందానికి సర్పంచ్ రామాంజులు మరియు సేవా సంస్థల దాతలు అభినందనలు తెలియజేస్తూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు తెలియజేశారు.



## బి.కొత్తకోటలో వెలుగు చూస్తున్న వరుస చోరీలు

- భయాందోళనకు గురవుతున్న పట్టణ ప్రజలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని నందిశెట్టి వీధిలో(చర్చ్ దగ్గర) వరుస చోరీలు జరుగుతున్నాయి.నెల రోజుల వ్యవధిలోనే నందిశెట్టి వీధి నందు రెండు చోరీలు చోటు చేసుకున్నాయి. పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు. ఇప్పటికైనా పట్టణంలో జరుగుతున్న దొంగతనాలపై బి.కొత్తకోట పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాలని,తద్వారా రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఉమా కాస్మెటిక్స్ నూతన షాప్ ను ప్రారంభించిన సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ఆర్ ఎస్ రోడ్డు నందు మురుగన్ స్వీట్స్ ఎదురుగా ఉమా కాస్మెటిక్స్ అనే నూతన కాస్మెటిక్స్ షాప్ ను శుక్రవారం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం ముఖ్యఅతిథిగా పాల్గొని షాప్ ను ప్రారంభించారు.కాగా కాస్మెటిక్స్ యజమాని తమ స్నేహితురాలు అయినందున ఉమా కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికంగా మహిళలు స్వయం ఉపాధి కోసం అడుగులు వేయడంచాలాసంతృప్తికరంగా ఉంది. ఉమా కాస్మెటిక్స్ మరింత అభివృద్ధి సాధించాలి అనిఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువత, బంధువులు, స్నేహితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**కలకడ, మేజర్ న్యూస్:** నేడు కలకడ మండలం, కోన గ్రామంలో కోన ,బంగారు పల్లి, గంగిరెడ్డి గారి పల్లి లో ప్రాథమిక పాఠశాలల్లో మరియు అంగన్వాడీ స్కూల్లలో సుమారు 250 మంది విద్యార్థిని ,విద్యార్థులకు స్కూల్ బ్యాగులను చేనేత కార్మిక చెంగల శివశంకర్ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమం లో కలకడ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బరకం శ్రీనివాసులు రెడ్డి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచులు సిబ్బాల చంద్రమోహన్, గుడిటి త్యాగరాజు చేతుల మీదుగా బ్యాగుల పంపిణీ కార్యక్రమం జరిగింది.విజిలెన్స్ అండ్ మానిటరీ మెంబర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని పేద పిల్లల చదువుకొరకై పిల్లలు చదువుకోవడానికి అన్ని విధాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని ఆర్థికవంతులు,విద్యావంతులు పేద విద్యార్థులకు వారికి తోచిన విధంగా సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జి బరకం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ స్కూళ్లలో విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యా యులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగాచెంగల శివశంకర్ విద్యార్థులకు ఉచితంగా విద్యార్థులకు బ్యాగులుపంపిణీచేయడం అభినందనయ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల తెలుగు రైతు అధ్యక్షులు ఎం వి బాబు నాయుడు, చేనేత కార్మికులు గుడిటి గురుస్వామి బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పొన్నీటిపాళ్యం టిడిపి నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవం

- అధ్యక్షుడిగా కె.కృష్ణప్ప (బెల్లం కిట్టన్న),ప్రధాన కార్యదర్శిగా చెండ్రాయుడు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని పొన్నీటిపాళ్యం టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు,పార్టీ సీనియర్ నాయకుల సూచనలతో పరిశీలకులు నాగరాజ,రఘుపతి నాయుడు,నంద,జంగాల వెంకటరమణ,దేవరింటి శ్రీనివాసులు సమక్షంలో పొన్నీటిపాళ్యం రచ్చబండ వద్ద అత్యంత పారదర్శకంగా గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది.గ్రామ కమిటీ అధ్యక్షుడుగా కె.కృష్ణప్ప (బెల్లం కిట్టన్న),ప్రధాన కార్యదర్శిగా చెండ్రా యుడు,ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంద ర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు,కార్యకర్తలు గుర్తించి వారికి కమిటీలలో ప్రాధా న్యత కల్పించడం జరిగిందన్నారు.ఈ ఎంపిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాలు,సీనియర్ టిడిపి నాయకులు మరియు స్థానిక టిడిపి నాయకుల సూచనల మేరకు జరిగిందన్నారు. తెలుగు దేశం పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయంచేయాలని పదేపదే తెలుపుతున్నారని గుర్తుచేశారు. అంతర్గత విభేదాలను పక్కనపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు.నూతన కమిటీని అబ్జర్వర్లనుపూలమాలశాలువాలతోఘనంగాసత్కరించారు. టిడిపియువనాయకులుబీదంగురునాథ్‌యాదవ్,జీవి నాయుడు, ఈశ్వర్ నాయుడు, నయాజ్, షరీఫ్,శం కర్ రెడ్డి,మాజీ సర్పంచ్‌శీనా, జెసిబి వేణు,గంగులు,ఖాదర్ బాషా,రాజ్ కుమార్, కదిరప్ప, కిరణ్, రాజశేఖర్,విష్ణు,టిడిపినాయకులు,కార్యకర్తలు గ్రామస్తులుపాల్గొన్నారు.

# కంప్యూటర్ విద్యలో ప్రావీణ్యం ఉంటే పుష్కలమైన అవకాశాలు

– విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు – అట్టహాసంగా శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ 7వ వార్షికోత్సవ వేడుకలు






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కంప్యూటర్ విద్యపై విద్యార్థులు పట్టు సాధిస్తే పుష్కలమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు పేర్కొన్నారు.పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ 7వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి.అజయ్ కుమార్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్.సేతు హాజరు కాగా ఎయిర్టెల్ సుధాకర్ రెడ్డి,బండి ఆనంద్,కేజే కూరగాయల మండీ యజమాని దాదాపీర్,ప్రముఖ మోటివేషన్ స్పీకర్ రామ్మూర్తి,హెల్త్ అండ్ స్మైల్స్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది విచ్చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూగతఏడుసంవత్సరాలుగాపాఠశాల విద్యార్థుల నుండి ఇంటర్మీడియట్, డిగ్రీ,ఎంసీఏ ,ఎంబీఏ, బీటెక్ విద్యార్థులకు వివిధ రకాల కంప్యూటర్ కోర్సులు నేర్పిస్తూ వారి అభ్యున్నతికి శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత సి.అజయ్ కుమార్ కృషి చేస్తున్నారన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ ఉనికిని కొనసాగించాలంటే కంప్యూటర్ విద్యపై మంచి పట్టు,ప్రావీణ్యం సాధించాలన్నారు.కంప్యూటర్ విద్యపై విద్యార్థులు పట్టు సాధిస్తే దేశంలో ఎక్కడైనా రాణించవచ్చునన్నారు.ఎంతోమంది విద్యార్థులకు కంప్యూటర్ విద్య నేర్పించడం కాకుండా సమాజసేవాకార్యక్రమాల్లో తనవంతుపాత్ర పోషిస్తున్న అజయ్ కుమార్ సేవలు ప్రశంసనీయమన్నారు.ఇందులో భాగంగా అజయ్ కుమార్దంపతులనుడాక్టర్ ఎన్.సేతు,అతిథులు ఘనంగా సన్మానించారు.అనంతరం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్కుమార్ మాట్లాడుతూ మదనపల్లి పరిసర ప్రాంత విద్యార్థులకునాణ్యమైనకంప్యూటర్విద్య అందించడమేతమలక్ష్యమన్నారు. వినూత్నమైన కోర్సులతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామ న్నారు.తమ సంస్థ దిగ్విజయంగా ముందుకు సాగడానికి సహకరిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కృత జ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా తమ సంస్థ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకొని వెలుగు ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమంనందువృద్ధులు,చిన్నారులకు మూడు పూటలా భోజనవసతికల్పించడం ఆనందంగా ఉందన్నారు. పండుటాకులుదివ్యాంగులైనచిన్నారుల ఆలనా పాలనా చూస్తున్న వెలుగు ఉదయ మోహన్ రెడ్డి సేవలు అమోఘ మని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో తాము సైతం ముందుకు సాగుతామనిస్పష్టంచేశారు.అనంతరంసంస్థ అధ్యాపకులు, విద్యార్థులకు అతిథులకు విందు భోజనం వడ్డించారు.

## శ్రీ సౌమ్యనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో యల్లటూరు శ్రీనివాస రాజు



**నందలూరు,మేజర్న్యూస్** :రాజంపేట నియోజకవర్గం, నందలూరులో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు శ్రీ సౌమ్యనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారిని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధానఅర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు,నిర్వహించి యల్లటూరు శ్రీనివాస రాజు కి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అధిక సంఖ్యలో "త్రాగునీటి బాటల్స్ " లను యల్లటూరు శ్రీనివాస రాజు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యల్లటూరు శివరామరాజు,యెద్దలసుబ్బరాయుడు,తోట వేణు, సమ్మెట శివప్రసాద్ ,యెద్దల విజయసాగర్ ,ఆకుల చలపతి ,పూల లక్ష్మీ నరసయ్య, తోట కేదార్నాథ్ తోట శివశంకర్ మస్తాన్ రాయల్ ప్రశాంత్ రుద్రరాజు నరసింహులు,మావిళ్ళరవి,నారదాసురామచంద్ర ,గాజుల కులాయప్ప,మౌలా,కటారుబాబు, పత్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నూతన తైక్వాండో కోచింగ్ సెంటర్ ప్రారంభం

ముఖ్యఅతిథిగా సీఐ వెంకటేశ్వర్లు



**చిట్వేలు,మేజర్ న్యూస్ :** పిల్లల మానసిక వికాసానికి వ్యాయామం, క్రీడలు ఎంతో అవసరం, ఈ సందర్భంగా చిట్వే లి, లో శుక్రవారం, కొత్తగా ప్రారంభించిన ఎస్వీకే స్పోర్ట్స్ అకాడమీ సీఐ వెంకటేశ్వర్లు, ప్రారంభోత్సవం చేయడం జరిగింది, తైక్వాండో కోచ్ శివాజీ, సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్, ఫిట్నెస్ జిమ్ మాస్టర్ బాలే నాగేశ్వర, సాయి వికాస్ పాఠశాల కరస్పాండెంట్ రెడ్డయ్య, స్థానికులు కొనిశెట్టి సుబ్బరాయుడు, రోడ్ల మోహన్, కంచర్ల సుధీర్, పసల శివ, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో పిల్లలకు చదువులతో పాటు క్రీడలు ఎంతో అవసరం వారికి స్పోర్ట్స్ కోట కింద ఉన్నత ఉద్యోగాలు వచ్చే అవకాశంఉందనిప్రతిఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.సామాజికకార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ వేసవిసెలవుల దినాలలో మాత్రమే కాకుండా మారుమూల ప్రాంతమైన చిట్వేలి మండలానికి వచ్చి ఇక్కడపిల్లలబంగారుభవిష్యత్తుకు చేయూతనిచ్చే విధంగా తైక్వాండో అకాడమీ ప్రారంభించినశివాజీఅంకిత భావాన్ని అభినందనీయమని తెలియజేశారు.తెక్వాందో కోచ్ శివ మాట్లా డుతూ ఈ శిక్షణ మొత్తము గవర్నమెంట్జీవోప్రకారంజరుగుతుంది, టైక్వాండో, నాన్చాక్, కర్ర సాము, వెయిట్ లాస్ పిల్లలుశారీరకంగాదృఢంగాఅవుతారు ముఖ్యంగా ఆడపిల్లలు సెల్ఫ్ డిఫెన్స్ కొరకు బాగా ఉపయోగపడును,బాగాశిక్షణపొంది ప్రావీణ్యం సంపాదించిన వారికి డిస్టిక్ లెవలు స్టేట్ లెవలు నేషనల్ లెవెల్ వరకు తీసుకువెళ్లబడును వాటి ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో మంచిరిజర్వేషన్వీరికిప్రాధాన్యత ఇవ్వబడును అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కళ్యాణం వేడుకల్లో అన్నమాచార్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు





**రాజంపేట, మేజర్న్యూస్ :** శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణం వేడుకలు నందలూరు దేవాలయం నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులుతమవాలంటీర్ సేవల ద్వారా వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కీలక పాత్ర పోషించారు. విద్యార్థులు క్యూలైన్ల నిర్వహణ, కళ్యాణం విధానాలు సజావుగా జరుగడంలో, మరియు ప్రసాదకౌంటర్లవద్దసేవలుఅందించడంలోవారిసేవలను సమర్థవంతంగాప్రదర్శించారు.అన్నమాచార్య యూనివర్సిటీ విద్యా ర్థుల అందించిన సేవలు ద్వారా భక్తులు సులభంగా వేడుకలలో పాల్గొని, ఆధ్యాత్మిక అనుభవాన్నిపొందగలిగారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లికార్జున రావు "సామాజిక సేవా కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ అభివృద్ధికి, సమాజంతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎంవినారాయణమాట్లడుతూఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం,వారికిసామాజికబాధ్యతను అర్థం చేసుకోవడమే కాకుండా, సాంఘికసేవల విలువను పెంపొందించడంలో ఒక గొప్ప అవకాశాన్ని అందిస్తుందన్నారు. వారి సేవలు అభినందనీయమై, మానవతా విలువలను ఉట్టిపడేలా చేశాయన్నారు. అనంతరం వైస్ చైర్మన్ చొప్పా ఎల్లా రెడ్డి, "విద్యార్థులు చేసిన సేవలు మా యూనివర్సిటికి గర్వకామని మరిన్ని సేవలందించి, సాంఘిక బాధ్యతలను మరింతగా పెంపొందించాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎల్. ఓబులపతి, ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ కె జనార్దన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగముని, అధ్యాపకులు ఎన్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం

**గాలివీడు,మేజర్ న్యూస్:**
రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని ఎగువ గొట్టివేడు పంచాయితీలో పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికా రంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలోని ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. అర్హులైన 64 లక్షల మంది విద్యార్థులకు తల్లుల అకౌంట్లో ఒకరికి 13 వేల రూపాయలను జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పింఛన్లను 3000 రూపాయలు నుంచి 4000 రూపాయలకు పెంచడంతో పాటు మహి ళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండలను అందజేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అర్హత కలిగిన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు వారి అకౌంట్లో డబ్బులను జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మహిళలకు త్వరలో ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజలకు సూపర్ పాలన అందించడం జరుగుతున్న దని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తూవస్తున్నామనితెలిపారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి కొన్నింటిని అధికారులతో మాట్లాడి అక్కడే సమస్యలను పరిశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోడూరు మార్కెట్ కమిటీ సభ్యులుగా తుపాకుల పెంచలయ్య

జనసేనలో క్రియాశీలక పాత్ర



**చిట్వేలి, మేజర్న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గ మార్కెట్ కమిటీ సభ్యులుగా చిట్వేలి మండలం గట్టుమీద పల్లెకు చెందిన తుపాకుల పెంచలయ్య ను శుక్రవారం, నియమించారు. ఇటీవల కోడూరు మార్కెట్ యార్డ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ చైర్ పర్సన్ గా కోడూరు మండలం మైసూరు వారి పల్లి కు చెందిన పగడాల వరలక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా కోడూరు మార్కెట్ యార్డ్ కమిటీని సంపూర్ణంగా ఏర్పాటు చేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన తన ఉనికిని చాటుకోవడంలో పెంచలయ్య పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు.జనసేన నిర్దేశించిన కార్యక్రమాలలో పాల్గొనడమే కాకుండా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నారు. జనసేన అధినేత ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని చేసిన కార్యక్రమాలతో పాటు పెంచలయ్య వ్యక్తిత్వం అంకిత భావం వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఆయనకు జనసేన పార్టీ నుండి తగిన గుర్తింపును ఇచ్చారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేన జోనల్ నాయకులు జోగినేని మణి, చిట్వేలి జనసేన నాయకులు మాదాసు నరసింహులు తదితరులు జనసేనలో పెంచలయ్య కృషికి ఫలితంగా ఈ పదవి రావడానికి సిఫారసు చేశారు. ఈ సందర్భంగా తుపాకుల పెంచలయ్య మాట్లాడుతూ కూటమిలో క్రియాశీలకంగా ఉన్న జనసేన పార్టీ పటిష్టతతో పాటు రైల్వే కోడూరు మార్కెట్ యార్డు కమిటీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తాతంశెట్టి నాగేంద్ర జోగినేని మణి మాదాసు నరసింహ కూటమిలోని పలువురు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.



# బెస్త సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వ్యాసమహర్షి జయంతి

**- సొసైటీకి కమ్యూనిటీ హాల్ కావాలని ఎమ్మెల్యేకి వినతి**

**- అన్నమయ్య జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణ బెస్త**



**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** మదనపల్లి న్యూబైపాస్ రోడ్డు నందు గల పిపిఆర్ కన్వెన్షన్ హాల్లో పేదవ్యాస మహర్షి జయంతి వేడుకలు అన్నమయ్య జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణ బెస్త ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,అతిథులుగా మదనపల్లి గౌరవ అధ్యక్షులుగా టి.కృష్ణమూర్తి,సురేంద్ర బాబు,విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ బీసీ రెడ్డప్ప,పీలేరు నియోజకవర్గం అధ్యక్షుడు కృష్ణయ్య,వెంకటస్వామి, వెంకటేష్,సురేంద్ర,రెడ్డప్ప బెస్త సంఘం నాయకులు పాల్గొని వ్యాసమహర్షి జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషాకు సొసైటీ కమ్యూనిటీ హాలు కావాలని కోరుతూ వినతి ఇవ్వడం జరిగిందని అన్నమయ్య జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణ బెస్త తెలిపారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ అష్టాదశ పురాణాలను అందించి,మానవ జీవన వికాసానికి మార్గం వేసిన మహర్షి,సనాతన ధర్మానికి వారధి,సాంస్కృతిక వికాస సారథి,ఆధ్యాత్మిక అది గురువు,వ్యాసభగవానుల జయంతి గురుపౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బెస్తల విజ్ఞప్తిపైన సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు సంఘం తరపున ధన్యవాదములు తెలిపారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై ర్యాలీ

**-డాక్టర్ ప్రవీణ్ కుమార్**

**సిద్ధవటం మేజర్ న్యూస్:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు సిద్ధవటం మండలంలోని పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పి కొత్తపల్లి గ్రామంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జనాభా పెరుగుదల వలన కలిగే, ఆశిక మరియు వనరుల కష్టనష్టాలపై గురించి ఆ ప్రాంత ప్రజలకు తెలిపారు, ఆడపిల్లకు సరైన, వయసులో, వివాహం చేయాలని, మహిళ, తల్లి కావడానికి శారీరకలంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే తల్లి కావాలని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆడపిల్లకు చిన్న వయసులో వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, ఆడపిల్లలు తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహం చేయకూడదని బాల్య వివాహాలపై జరిగే నష్టాలపై వివరించారు, వాతావరణం లో మార్పుల వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సమస్యలపై వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని సూచించి ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీ, నరసమ్మ, సూపర్వైజర్లు, లక్ష్మీదేవి, మౌలాలి, హెల్త్ అసిస్టెంట్ గట్టుపల్లి సుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.







# అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

**- ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు నాయుడు దిట్ట**

**- వైసిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి విమర్శలు**

**- వైకాపా మదనపల్లి నియోజకవర్గస్థాయి సమావేశం సూపర్ సక్సెస్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసిందని,ఇచ్చిన హామీలు విస్మరించి గెలిపించిన ప్రజలకు చేసి,మళ్ళీ ధగా చేయడానికి ఇది మంచి ప్రభుత్వం అంటూ వస్తున్నారు,తస్మాత్ జాగ్రత్త అంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ నిర్వహించన మదనపల్లె నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిస్సార్ అహమ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి,తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి,సుగవాసి సుబ్రహ్మణ్యం,మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి,రాజంపేట ఎమ్మెల్యే, కడప మేయర్ సురేశ్ బాబు,రాష్ట్ర కార్యదర్శి అనీషా రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్,మనుజా రెడ్డి,ఎపి ఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం హాజరయ్యారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు కానీ సుపరిపాలన తొలి అడుగు అంటూ ప్రజలను వంచించడానికి మళ్ళీ మీ ఇంటి వద్దకు వస్తున్నారు,జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను ప్రజల ముందు వుంచడంలో వైసిపి నాయకులు,కార్యకర్తలదే ముఖ్యపాత్ర అని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసిందని,ఇచ్చిన హామీలు విస్మరించి ఐదు కోట్ల మంది ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచాలని,స్థానిక సంస్థల ఎన్నికలలో ఒట్లు కోసం వెళ్ళే కూటమి నాయకులను ప్రజలు చీకొట్టడానికి ఇది సరైన కార్యక్రమమన్నారు. చంద్రబాబునాయుడు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి



ప్రజలను వెన్నుపోటు పొడిచారని విమర్శలు గుప్పించారు. మంచి ప్రభుత్వం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గ్రహించే విధంగా ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన అంటేనే కూటమి ప్రభుత్వం భయపడి పోతుందని,ఆంక్షలు విధించి,అక్రమ కేసులు పెడుతుందన్నారు. మామిడి రైతులను ఆదుకోవడాని జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యం వచ్చినప్పుడు పోలీసుల తీరు కర్ఫ్యూ కంటే దారుణంగా వుందన్నారు. కూటమి పాలనలో మామిడి,టమోటా రైతుల దుస్థితి దారుణంగా ఉందని,ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తోతపూరి మామిడి రకం రోడ్లపక్కన పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,జడ్పిటిసి ఉదయ్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ అజాం,జింక వెంకటా చలపతి,సి.హెచ్. రామచంద్రారెడ్డి,కేశవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,గెవెన్న,కరుణాకర్ రెడ్డి,లియాకత్ అలీ,వీ.ఎస్.రెడ్డి, ఎస్.కే.ఇర్ఫాన్, నాగరాజ రెడ్డి,దండు శేఖర్ రెడ్డి,అనంత మునిశేఖర్,శారదరెడ్డి, ఆవుల మల్లికార్జున,బీరంగి రేవతి,నాగమణి, కౌన్సిలర్ బిఏ ఖాజా,కొత్తపల్లి మహేష్ బాబు,మూడో వార్డు నూర్,యువ నాయకుడు పవన్ తేజ,చిపిల్లి మల్లికార్జున రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా వైద్య సేవలు అందించాలి

**-వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజలు సంతృప్తి చెందేలా వైద్య సేవలు అందించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో హెల్త్ పారామీటర్స్, వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులు, ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలు, తదితర అంశాలపై, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష తదితరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డయాబెటిస్, హైపర్ టెన్షన్, మేటర్నల్ హెల్త్, నియోనేటల్ హెల్త్, అభ ఐడి మ్యాపింగ్, తదితర అంశాలలో అన్ని పిహెచ్సిలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనిచేయాలన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా లేదా వంటి అంశాలపై ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్లు ప్రజలతో మానవతా దృక్పథంతో మెలగాలని, తమ సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలని, ప్రజల నుండి సిబ్బంది యొక్క ప్రవర్తనపై అభిప్రాయాలను సేకరించి తగిన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. కొన్ని పీహెచ్సీలలో మెడికల్ అధికారులు ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలిగినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలగడం లేదని వారు తమ ప్రవర్తనను మార్చుకొని ప్రజలతో సఖ్యతగా మెలగా లన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసర మని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి జిల్లాలో ఉన్న అన్ని పీహెచ్సీలను సందర్శించేలా చూడాలన్నారు. మెడికల్ అధికారులు మరియు సిబ్బందితో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ లక్ష్మీ నరసయ్య, డిపిఎమ్ఓ డాక్టర్ రియాజ్ బేగ్, ప్రోగ్రామ్ అధికారి ఆర్ బి ఎస్ కే డాక్టర్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

